ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీని ప్రపంచ సాంస్కృతిక కేంద్రంగా మారుస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
2. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద సూక్ష్మ పరిశ్రమల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.
3. బిమ్‌స్టెక్ దేశాలతో ఆరోగ్య రంగ నైపుణ్యాలను పంచుకునేందుకు భారత్ సిద్ధం గా వుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు.
4. సెనెగల్‌లో జరుగుతున్న యూత్ ఒలింపిక్స్ లో భారత బాక్సర్లు గుంజన్, మీటీ ఫైనల్స్ లోకి చేరుకున్నారు

PM - YUGE YUGEEN BHARAT MUSEUM

న్యూఢిల్లీని ప్రపంచ సాంస్కృతిక కేంద్రంగా మారుస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం ప్రదర్శన ప్రాంతంతో యుగే యుగేన్ భారత్ మ్యూజియం రూపుదిద్దుకోనుందని తెలిపారు. నార్త్, సౌత్ బ్లాక్ భవనాలను భారత్ నాగరికతకు ప్రతీకగా మార్చాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ మ్యూజియం ద్వారా భారతదేశపు వేల సంవత్సరాల చరిత్రను, సంస్కృతిని ప్రపంచ స్థాయి గ్యాలరీలు, ప్రదర్శించనున్నట్లు మోదీ వెల్లడించారు. ప్రాచీన విజ్ఞాన వ్యవస్థలు, గణితం,

ఖగోళ శాస్త్రం, వాస్తుశిల్పం, కళలు, భాషలు, ఆధ్యాత్మికత వంటి అనేక అంశాలు ఇందులో చోటు చేసుకోనున్నాయన్నారు. గతంలో పరిపాలనా కేంద్రాలుగా ఉన్న ఈ భవనాలు, ఇకపై లక్షలాది మంది భారతీయుల సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించే వేదికలుగా మారుతాయని మోదీ అభివర్ణించారు. భారతదేశ సాంస్కృతిక చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయమని కొనియాడారు.

NSD

PM-KARNATAKA GUJARAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి రెండు రోజుల పాటు కర్ణాటక, గుజరాత్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రేపు ఉదయం ఎస్-వ్యాస సంస్థ ప్రధాన కార్యాలయమైన ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం తావరకెరె నుండి ఐఐఎం బెంగళూరు మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించనున్నారు. బెంగళూరులో 15,600 కోట్లరూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు. తారువత మైసూర్ లో భారత్ వన్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 'కాస్మోస్-మైసూర్ ప్లానిటోరియం'ను ప్రారంభిస్తారు. శనివారం గుజరాత్‌లోని బనాస్‌కంటాలో పర్యటించనున్న ప్రధానమంత్రి, ప్రసిద్ధ శక్తి పీఠాలలో ఒకటైన అంబికా ఆలయంలో ప్రత్యేక పూజలు, దర్శనం చేసుకుంటారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొంటారు.

NSD

CABINET STAND UP

ప్రధానమంత్రి ముద్ర యోజన కింద సూక్ష్మ పరిశ్రమల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 2031 మార్చి 31 వరకు మరో ఐదు సంవత్సరాల పాటు ఈ పథకం కొనసాగుతుందన్నారు. గ్యారెంటీ కోసం

ఐదు వేల కోట్ల రూపాయల కేటాయింపునకు ఆమోదం లభించిందని, దీని ద్వారా సుమారు 12.60 లక్షల కోట్ల రూపాయల ముద్ర రుణాలకు మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు.

బైట్ - అశ్విని వైష్ణవ్

భాస్వరం, పొటాషియం ఎరువులకు సంబంధించి 2026-27 రబీ సీజన్‌కు గాను పోషకాధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. 2026-27 రబీ సీజన్‌కు సుమారు 62 వేల 370 కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఈ సబ్సిడీ ద్వారా రైతులకు ఎరువులు ఎలాంటి అంతరాయం లేకుండా సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

బైట్ - అశ్విని వైష్ణవ్ అగ్రి

NSD

EVE. NADDA-SL BIMSTEC

బిమ్‌స్టెక్ దేశాలతో ఆరోగ్య రంగ నైపుణ్యాలను పంచుకునేందుకు భారత్ సిద్ధంగా వుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. కొలంబోలో జరిగిన తొలి బిమ్‌స్టెక్ ఆరోగ్య మంత్రుల సమావేశంలో నడ్డా ఈ ప్రతిపాదన చేశారు. ఈ సమావేశంలో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్ దేశాల మంత్రులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ సాధించిన ఆరోగ్య పురోగతిని నడ్డా వివరించారు. దేశ వ్యాప్తంగా 1. లక్ష 85 వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల ఏర్పాటు ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. శ్రీలంకతో జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా, అదనంగా 100 అంబులెన్స్‌ల సరఫరాకు ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. అలాగే ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి 50 మెడికల్ కియోస్క్‌ల మద్దతును భారత్ ప్రకటించింది. నేపాల్ ఆరోగ్య మంతత్రితో పాటు కొలంబోలోని ప్రవాస భారతీయ లతో నడ్డా సమావేశమయ్యారు. బంగాళాఖాత ప్రాంతంలో అందరికీ నాణ్యమైన, సరసమైన ఆరోగ్య సంరక్షణ అందించాలని సభ్య దేశాలు తీర్మానించడంతో ఈ సమావేశం ముగిసింది.

NSD

REV JAISHANKAR - PBD WEBSITE

న్యూఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సంయుక్తంగా ప్రవాసీ భారతీయ దివస్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. వచ్చే ఏడాది జనవరి 7 నుండి 9 వరకు కోల్‌కతాలో 19వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సు జరగనుంది. రూట్స్ రిటర్న్: భారత్‌తో ప్రవాసుల అనుబంధం అనే ఇతివృత్తంతో ఈ సదస్సును విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ ... ప్రవాస భారతీయులు దేశానికి , ప్రపంచానికి మధ్య వారధిగా నిలుస్తున్నారని తెలిపారు. భారత ఆర్థిక వృద్ధి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సదస్సును ప్రారంభిస్తారని , రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముగింపు సదస్సుకి అధ్యక్షత వహించి ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ప్రదానం చేస్తారని వెల్లడించారు. PBD వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని, అలాగే, సరికొత్త గేమింగ్ టెక్నాలజీతో కూడిన భారత్ కో జానియే క్విజ్ ప్రారంభించామని తెలిపారు. ఈ క్విజ్ డిసెంబర్ 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. మహాత్మాగాంధీ భారత్ కి తిరిగి వచ్చిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జనవరి 9న ప్రవాసీ భారతీయ దివస్ జరుపుకుంటారు.

NSD

TRIBAL LIT FEST

ఢిల్లీలో ఈరోజు నుండి రెండు రోజుల పాటు జరిగే జాతీయ గిరిజన సాహిత్య ఉత్సవాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరమ్ ప్రారంబిస్తారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఈ ఉత్సవం జరుగుతుంది. జాతీయ గిరిజన గౌరవ దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా ఈ సాహిత్య ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశంలోని సుసంపన్నమైన, వైవిధ్యమైన గిరిజన సాహిత్య సంప్రదాయాలను ప్రోత్సహించడానికి, స్వదేశీ భాషలను, మౌఖిక గాథలను వెలుగులోకి తీసుకురావడానికి

వేదికగా నిలుస్తుందని, గిరిజన రచయితలు, కవులు, జ్ఞాన సంపన్నుల సేవలను ఈ వేదిక ద్వారా గౌరవిస్తారని ఆ శాఖ పేర్కొంది. వికసిత్ భారత్ 2047 నరేంద్రమోదీ కల సాకారం కావడంలో గిరిజన సముదాయాల సహకారం ఎంతో కీలకమని, దేశ వ్యాప్తంగా ఉన్న గిరిజన రచయితలు, పరిశోధకులు, భాషావేత్తలు ఈ ఉత్సవంలో పాల్గొని గిరిజన సాహిత్య వారసత్వాన్ని ఘనంగా చాటనున్నారని ఆ శాఖ తెలిపింది.

NSD

IRAN SEVEN CONDITIONS

అమెరికా తమ షరతులను అంగీకరించే వరకు హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం గానీ, చర్చలు జరపడం గానీ కుదరదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా ఆంక్షలను ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడం, ఇరాన్ నౌకాశ్రయాలపై నావికా దిగ్బంధనాన్ని ముగించడం, యుద్ధ నష్టానికి పరిహారం చెల్లించడం, లెబనాన్‌తో సహా ప్రాంతీయ సరిహద్దులలో పోరాటాలను ఆపాలనే డిమాండ్లను అమెరికాకు పంపామని, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘర్ గాలిబాఫ్ తెలిపారు. సైనిక చర్యకు పాల్పడితే అమెరికాకు మరోసారి ఘోర పరాజయం తప్పదని డొనాల్డ్ ట్రంప్‌ను హెచ్చరించారు. ప్రస్తుతం ఎటువంటి చర్చలు జరగడం లేదని ఇరాన్ సీనియర్ భద్రతా అధికారి మొహ్సెన్ రెజాయ్ స్పష్టం చేశారు. ఒకవేళ మధ్యప్రాచ్యానికి వెలుపల ఉన్న అమెరికా సైనిక స్థావరాల నుండి దాడులు జరిగితే, ఆ స్థావరాలపై దాడులు చేసే సత్తా తమకు ఉందని హెచ్చరించారు. తమ డిమాండ్ లు నెరవేర్చిన తర్వాత హార్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, మరుసటి రోజు నుండి తుది ఒప్పందంపై చర్చలు ప్రారంభమవుతాయని టెహ్రాన్ పేర్కొంది.

NSD

PAK - POLICE KILLED

పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రొవిన్స్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో 11 మంది పోలీసులు, 18 మంది ఉగ్రవాదులు మృతి చెందారు. కొహాట్ జిల్లాలో అక్రమ బంగారు మైనింగ్ నిరోధక ఆపరేషన్ ముగించుకుని తిరిగొస్తున్న పోలీసు బృందంపై దర్బోకాచ్ జలంధర్ బందా ప్రాంతంలో దుండగులు మెరుపు దాడికి పాల్పడ్డారు. స్థానిక సివిల్ యంత్రాంగంతో కలిసి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించినట్లు ఖైబర్ పఖ్తుంఖ్వా పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హైదర్ జమాన్, సబ్-ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో ఐదు పోలీసు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.

NSD

YOUTH OLYMPIC GAMES

సెనెగల్‌లోని డాకర్ లో జరుగుతున్న యూత్ ఒలింపిక్స్ లో భారత బాక్సర్లు గుంజన్, మీటీ ఫైనల్స్ లోకి చేరుకున్నారు. దీంతో భారత్‌కు రెండు పసిడి పతకాలు లభించే అవకాశాలు ఉన్నాయి. మహిళల 48 కిలోల విభాగం సెమీఫైనల్స్ లో గుంజన్ బ్రిటన్‌కు చెందిన లిల్లీ బాసెట్‌ను 4-1 తేడాతో ఓడించారు. ఫైనల్లో అల్జీరియాకు చెందిన బౌతైనా బెన్సలాహ్‌తో తలపడనున్నారు. ఇక పురుషుల 50 కిలోల విభాగంలో మీటీ కొలంబియా బాక్సర్‌పై 5-0 తేడాతో విజయం సాధించి, ఈ యూత్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరిన తొలి భారత బాక్సర్‌గా నిలిచారు. ఐర్లాండ్‌కు చెందిన క్రిస్టియన్ జుబానితో పోటీపడనున్నారు. ఇప్పటి వరకు ఈ క్రీడల్లో భారత్ 3 రజతాలు, 6 కాంస్యాలతో కలిపి మొత్తం 9 పతకాలను గెలుచుకుంది. ఈ యూత్ ఒలింపిక్స్ ఈనెల 13తో ముగియనున్నాయి. రెజ్లింగ్, బాక్సింగ్, స్విమ్మింగ్ తదితర విభాగాలలో భారత క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు.

NSD

SHUKLA MP I 12.11.2026
PM - YUGE YUGEEN BHARAT MUSEUM

Prime Minister Narendra Modi has stated that the Yuge Yugeen Bharat Museum will transform New Delhi into a global centre of cultural heritage, with the world's largest museum display area. In a social media post, the Prime Minister noted that the Cabinet's decision will give impetus to the

transformation of the historic North and South Block buildings into a magnificent celebration of India's civilisational journey. Mr Modi said the museum will showcase thousands of years of India's heritage through world-class galleries and immersive experiences. It will cover a wide range of subjects, including ancient knowledge systems, mathematics, astronomy, architecture, art, languages, and spirituality. He highlighted that these buildings, which have long served as centres of governance, will now become places where millions can discover, experience, and celebrate the timeless richness of India's civilisation. The Prime Minister described the initiative as a historic new chapter in India's cultural heritage.

CB/NITIKA/ANAND/0454

SHUKLA MP-I 12.11.2026
PM-KARNATAKA GUJARAT

Prime Minister Narendra Modi will be on a two day visit to Karnataka and Gujarat beginning tomorrow. Mr Modi will participate in Golden Jubilee Celebrations of Prashanti Kutiram, the residential headquarters campus of Swami Vivekananda Yoga Anusandhana Samsthana (S-VYASA) tomorrow morning. In the afternoon, the Prime Minister will flag off and undertake a metro ride from Tavarekere to IIM Bangalore metro station. After this, Mr Modi will lay the foundation stone, inaugurate and dedicate to the nation various development projects worth over 15 thousand 600 crore rupees in Bengaluru.

On the same day, the Prime Minister will travel to Mysuru where, he will participate in a tree plantation programme at Bharat Vann. In the evening, he will inaugurate COSMOS-Mysuru Planetarium.

On Saturday, Prime Minister will perform Darshan and Pooja at Ambaji temple in Banaskantha, Gujarat. Ambaji Temple is one of the 51 revered Shakti Peethas.

CB/ANUPAM/0522

SHAILESH EP-I 11.11.2026
REV JAISHANKAR - PBD WEBSITE

External Affairs Minister Dr S Jaishankar and West Bengal Chief Minister Suvendu Adhikari today launched the Pravasi Bharatiya Diwas website in New Delhi. The 19th Pravasi Bharatiya Diwas Convention will be held from 7 to 9th January next year in Kolkata. The theme: is **"Return to Roots: Reigniting the Diaspora Connect with Bharat**". The Convention will be organized by

the Ministry of External Affairs in partnership with the State Government of West Bengal.

Addressing the gathering on the occasion, Dr Jaishankar said the Indian diaspora serves as a living bridge between the country and the world. He said the diaspora is not merely connected to India through its past, but it is also an important stakeholder in India's future. He highlighted that India's economic growth is today a global talking point. He further stated that the Convention will provide an opportunity to celebrate the contributions of the Indian diaspora to the countries they reside in and to India. He added that the theme reflects the endeavour to deepen connection with their ancestral roots.

(S/B JAISHANKAR)

In his address, Chief Minister of West Bengal said that it is an honour that West Bengal has been selected by the External Affairs Ministry to organise this event. He said preparation is underway in mission mode. He invited delegates to experience Bengal's cultural heritage and hospitality.

The three-day Convention will commence with the Youth Pravasi Bharatiya Divas. Prime Minister Narendra Modi will inaugurate the Convention. President Droupadi Murmu will preside over the Valedictory Session and confer the prestigious Pravasi Bharatiya Samman Awards.

The launch of the PBD website - pbdindia.gov.in - marks the commencement of online registrations for participation in the Convention. The website will serve as a comprehensive information and facilitation platform for prospective participants, providing details of the Convention, its programme, registration procedures, accommodation, logistics and other relevant arrangements to facilitate their participation.

Along with the PBD website, a PBD Special Bharat Ko Janiye Quiz was also launched. The revamped Quiz leverages the latest gaming technology to expand its reach among the diaspora and foreigners. The BKJ Quiz is available on the BharatVerse App and website www.bkjquiz.com. The PBD Special Quiz will run from today to 20th December.

Our correspondent reports that the event will bring together Indian diaspora members, young diaspora leaders, entrepreneurs, professionals, academics, innovators and other stakeholders from across the world. It is the flagship event of the Government that provides an important platform to connect and engage with the Indian diaspora and enable them to interact with each other. Pravasi Bahratiya Diwas is celebrated on 9th January commemorating Mahatma Gandhi’s return to India from South Africa in 1915.

<><>Suparna/1929 hrs

SHAILESH::RZ EP-II 11-11-2026
EVE. NADDA-SL BIMSTEC

India has offered to share its healthcare expertise, technical capabilities and best practices with fellow BIMSTEC member countries, underlining its commitment to strengthening regional cooperation in the health sector. Union Health Minister J.P. Nadda made the offer while addressing the inaugural BIMSTEC Health Ministers' Meeting in Colombo, the first such gathering of health ministers and senior representatives from India, Sri Lanka, Bangladesh, Bhutan, Myanmar, Nepal and Thailand.

Highlighting India's progress towards Universal Health Coverage under the leadership of Prime Minister Narendra Modi, Nadda pointed to the establishment of more than 1.85 lakh Ayushman Arogya Mandirs across the country, expanding access to primary healthcare at the grassroots level. He also highlighted the Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana, one of the world's largest publicly funded health assurance schemes.

India's engagement with Sri Lanka also featured prominently during the visit. On the sidelines of the meeting, Nadda held discussions with Sri Lankan Health and Mass Media Minister Dr. Nalinda Jayatissa. The two sides exchanged a Memorandum of Understanding for the supply of an additional 100 ambulances to Sri Lanka. India also announced support for 50 Medical Kiosks, or Health ATMs, aimed at strengthening primary healthcare delivery. Nadda also met Nepal's Health Minister Neesha Mehta and interacted with members of the Indian diaspora in Colombo, reaffirming India's commitment to its longstanding partnerships in the region.The meeting concluded with the adoption of a Joint Ministerial Statement, in which BIMSTEC member countries reaffirmed their commitment to ensuring accessible, affordable and quality healthcare across the Bay of Bengal region.

RITESH CHAUDHARY/ COLOMBO/ MAIL/ 1945

SHUKLA MP-II 12.11.2026
YOUTH OLYMPIC GAMES

Indian boxers, Gunjan and Lairenlakpam Ambekar Meetei have stormed into the finals of the Summer Youth Olympics in Dakar, Senegal, keeping India's hopes of two gold medals alive. Gunjan beat Great Britain's Lily Bassett 4-1 in the women's 48-kilogram semifinal yesterday. She will now

face Algeria's Bouthaina Bensalah in the final. Meetei was actually the first Indian boxer to reach the finals at these Youth Olympics. He got to the men's 50-kilogram final after winning 5-0 against Izzon Jeffrey Galea Arevalo from Colombia in the semifinal bout. Meetei will face Kristian Jubani from Ireland for the gold. So far, India have won nine medals at the Games, including three silver and six bronze in wrestling, boxing, and swimming. This Youth Olympics 2026 ends on the 13th of this month.

CB/BAIG/PTI/IANS/NET/0505

SHUKLA MP-II 12.11.2026
PAK - POLICE KILLED

In Pakistan, 11 police personnel and 18 attackers were killed in an ambush in Khyber Pakhtunkhwa province yesterday.Police said the team was returning from an operation against illegal gold mining in Kohat district when attackers opened fire from nearby hilltops in the Darbokach Jalandhar Banda area.The Khyber Pakhtunkhwa Police said the personnel were conducting a joint operation with the local civil administration.Police personnel fought the attackers with great bravery and courage, as a result of which 18 attackers were killed. Deputy Superintendent of Police Haider Zaman and Sub-Inspector Mukhtiar were among those killed. Five police vehicles were also set ablaze.An emergency was declared at the District Headquarters Teaching Hospital.Provincial Governor Faisal Karim Kundi condemned the attack, describing it as a nexus between criminal elements and terrorists.

CB/BAIG/PTI/NET/0500

SHUKLA MP-II 12.11.2026
IRAN SEVEN CONDITIONS

Iran has refused to reopen the Strait of Hormuz or resume negotiations with the United States until Washington meets seven conditions set by Tehran. Iran’s Parliament Speaker Mohammad Bagher Ghalibaf has said that Tehran has sent its demands to Washington but is awaiting an official response. He warned President Donald Trump against renewed military action, saying it will result in another US defeat. Senior Iranian security official Mohsen Rezaei also said no negotiations are underway and warned that Iran can target US military bases outside the Middle East if they were used to launch attacks against the country. Iran's demands include lifting US

sanctions, releasing frozen assets, ending the naval blockade of Iranian ports, compensation for war damage and an end to fighting across regional fronts, including Lebanon. Tehran's proposal calls for reopening the Strait of Hormuz six days after Washington meets its demands, with negotiations on a final agreement beginning the following day.

NANDINI/NET/0558

SHUKLA MP-I 12.11.2026
TRIBAL LIT FEST

Ministry of Tribal Affairs will organise a two-day National Tribal Literary Festival beginning today at India Habitat Centre in New Delhi. The Literary Festival is being held as part of the celebrations commemorating Janjatiya Gaurav Divas 2026. The festival aims to provide a national platform for celebrating India's rich and diverse tribal literary traditions, promoting indigenous languages and oral narratives, and recognising the contributions of tribal writers, poets, storytellers and knowledge holders. The inaugural session will be attended by Tribal Affairs Minister Jual Oram. Tribal Affairs Ministry said in a statement that the Festival aligns with Prime Minister Narendra Modi’s vision of Viksit Bharat@2047 by recognising the knowledge, languages and cultural contributions of tribal communities as vital to India’s inclusive, knowledge-driven and culturally rooted development. It will bring together tribal writers, poets, authors, researchers, linguists, academicians and cultural practitioners from across the country to celebrate the diversity of tribal literary heritage.

CB/Suparna/05